తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

గురువారం

30 జూలై 2026

## మహబూబ్‌నగర్‌లో కుండపోత వర్షం

## నిరాశలో ఉన్న రైతులకు ఊరట





- 2 గంటల భారీ వర్షంతో పంటలకు ప్రాణం పోసిన వరుణుడు
- ఆలస్యంగా అయినా కురిసిన వర్షం సాగు పనుల్లో జోరు పెంచుతామన్న అన్నదాతలు
- రెండు గంటల భారీ వర్షానికి తడిసిన నగరం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 29 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారి పోయింది. వర్షాకాలం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్న రైతులకు గురువారం కురిసిన భారీ వర్షం ఎనలేని ఉపశమనాన్ని ఇచ్చింది.

జిల్లా కేంద్రంలో దాదాపు రెండు గంటల పాటు కుండపోతగా వర్షం కురిసింది. కారుమబ్బులు కమ్మి, ఉరుములు, మెరుపులతో కూడిన ఈ వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. అయితే నీళ్లు లేక ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం ప్రాణవాయువులా మారింది. గత కొంతకాలంగా వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకలు రాక, చేలో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందిన అన్నదాతల ముఖాల్లో ఈ వర్షంతో కొత్త కాంతి వచ్చింది. సరైన సమయంలో వర్షం కురవడంతో సాగు పనులు వేగవంతం అవుతాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వర్షం కోసం ఎదురుచూసి ఎదురుచూసి అలసిపోయాం. ఇప్పుడు కురిసిన ఈ వర్షంతో పొలాల్లో దుక్కి దున్నడానికి, నారు పోయడానికి అవకాశం వచ్చింది. ఈసారి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయనే నమ్మకం కలిగింది" అని ఓ రైతు ఆనందంగా చెప్పారు. ఆలస్యమైనా కురిసిన ఈ భారీ వర్షం జిల్లాలోని వ్యవసాయ రంగానికి జీవం పోసింది. ఇకనుంచి పొలం పనుల్లో వేగం పెంచుతామని రైతులు సంతోషంగా తెలుపుతున్నారు. ఉరిమిన ఉరుములు, మెరిసిన మెరుపులు ఈసారి వర్షాకాలం బాగుంటుందనే ఆశను రైతుల్లో చిగురింపజేశాయి.

వాతావరణ శాఖ అధికారులు కూడా రానున్న రోజుల్లో జిల్లాలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు త్వరగా సమర్పించాలి

- అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ



**జడ్చర్ల, జూలై 29 (జనంసాక్షి):** ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను త్వరగా సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ అన్నారు. బుధవారం జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జడ్చర్ల, మిడ్జిల్, రాజాపూర్, బాలానగర్, ఊర్కొండ మండలాల తహశీల్దార్లు, ఏఈఆర్వోలు, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల అదనపు తహశీల్దార్, డి.టి, 75-జడ్చర్ల నియోజకవర్గ ఎన్నికల డి.టి. తదితరులు సమావేశానికి హాజరయ్యారు. నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించిన డిజిటలైజేషన్ పనులు 94.35 శాతం పూర్తయినట్లు ఈఆర్ఓ హరిప్రియ సమావేశంలో వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను సమీక్షించి, తగు సూచనలు అందజేశారు. ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను ఎటువంటి జాప్యం లేకుండా వీలైనంత త్వరగా సమర్పించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. గడువు ముగిసే సమయానికి పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌లపై రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, చివరి క్షణం వరకు వేచి చూసి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై ప్రత్యేక డ్రైవ్

- జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్



**జడ్చర్ల, జూలై 29 (జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తేది 3 ఆగస్టు 2026తో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో, ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ఫారాలను తప్పని సరిగా తేది 1 ఆగస్టు 2026లోపు సంబంధిత అధికారు లకు సమర్పించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ 3 ఆగస్టు 2026 తర్వాత సమర్పించే ఫారాలను భారత ఎన్నికల సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసు కోదని, కావున ఎవరూ ఆలస్యం చేయకుండా వెంటనే తమ ఫారాలను సమర్పించవలసిందిగా కోరారు. ఇప్పటివరకు ఫారాలను సమర్పించని ప్రజల సౌకర్యార్థం, నేడు తేది: 30 జూలై 2026 (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి ఉదయం 10.00 గంటల వరకు జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఇంకా ఫారాలను సమర్పించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఫారాలను సమర్పించాలని కోరారు.

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో జూలై 29(జనంసాక్షి):** నారాయణపేట మండ లంలోని కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మహిళా వార్డు, ప్రయోగ శాల, ఫార్మసీ, టీకాల నిల్వ గది, వ్యాక్సి నేషన్ విభాగాలను పరిశీలించి అందు తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఆరో గ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ విధుల్లో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధి కారులను వివరణ కోరారు. నారాయణపేటలో జరుగుతున్న సమావేశానికి హాజరైనట్లు మెడి కల్ ఆఫీసర్ తెలిపారు.మహిళా వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణితో కలెక్టర్ మాట్లాడి, ఆమె ఆరోగ్య పరీక్షల నివేదికలను పరిశీలించారు.

*మిగతా 11లో..*

## కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

- జూరాల కుడి కాలువ ద్వారా నీళ్లు విడుదల కావడంతో రైతుల్లో ఆనందం







**ధరూర్, జూలై 29 (జనంసాక్షి):** ధరూర్ మండల పరిధిలో ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాలువకు గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణానదికి ప్రత్యేక పూజలు చేసి రైతులకు నీటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. జూరాల కుడి కాలువకు సాగునీరు విడుదల చేయడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ వాకిటి శ్రీహరి మరియు ఇతర ప్రజాప్రతినిధులకు గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎలినోవా ప్రభావంతో ఈ ఏడాది సాధారణ స్థాయిలో వర్షాలు నమోదు కాకపోవడంతో నీటి కొరత నెలకొన్నప్పటికీ, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సాగునీటి విడుదలకు చర్యలు చేపట్టిందన్నారు. రైతులు పంటలు వేసుకునే కీలక సమయంలో నీటిని విడుదల చేయడం ద్వారా వ్యవసాయానికి ఊతమిస్తోందని పేర్కొన్నారు. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, రెండు పంటలకు సరిపడేలా దశలవారీగా నీటిని ఉపయోగించాలని సూచించారు. నారాయణపూర్ డ్యామ్ నుంచి గేట్లు ఎత్తి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. వరి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటల కంటే తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి కూరగాయలు, పండ్లు, ఆకుకూరల సాగుపై దృష్టి సారించాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకుంటే నీటి వినియోగంలో ఇబ్బందులు తలెత్తవని అన్నారు. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు రైతు సంక్షేమం కోసం కృషి చేస్తూనే ఉంటాయని, రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ధైర్యంగా వ్యవసాయం కొనసాగించాలని సూచించారు.

నడిగడ్డ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లను ఇప్పటికే ప్రారంభించామని, రిజర్వాయర్ల ద్వారా కాలువలకు సాగునీరు విడుదల చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, అధికారులు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్ మున్సిపాలిటీలో 'అసెస్మెంట్ల' దందా

- లక్షల్లో అధికారుల దోపిడీ!
- వీళ్ళ ధనదాహానికి అడ్డుకట్ట వేసేది ఎవరు





**జహీరాబాద్,జూలై 29 (జనంసాక్షి):** జహీరాబాద్ మున్సిపాలిటీ అక్రమాలకు, అవినీతికి నిలయంగా మారింది. నిబంధనలను పక్కనబెట్టి, అక్రమ అసెస్మెంట్ల పేరుతో కొందరు అధికారులు, సిబ్బంది లక్షల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని, అడిగినంత ఇవ్వకపోతే పనులు కాకుండా వేధించడం అక్కడ పరిపాటిగా మారింది. రూల్స్ గాలికి.. జేబులు నింపుకోవడమే ధ్యేయం!

కొత్త ఇళ్ల నిర్మాణాలు, ఖాళీ స్థలాల అసెస్మెంట్లు, అలాగే పాత ఆస్తుల వ్యాల్యూ తగ్గించడం లేదా పెంచడం వంటి విషయాల్లో తీవ్రమైన గోల్‌మాల్ జరుగుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయానికి గండి కొడుతూ, తమ సొంత ఖజానాను నింపుకునేందుకు కొందరు అధికారులు అవినీతికి పాటుపడుతున్నారు. పత్రాలు సరైనవి లేకపోయినా, అనధికార లే-అవుట్లలో ,అసైన్డ్ భూముల్లో భారీగా ముడుపులు చెల్లిస్తే రాత్రికి రాత్రే అసెస్మెంట్ నంబర్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేనటువంటి అక్రమ లే ఔట్లలో కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజి, విధ్యుత్, తాగునీరు వంటి కనీస వసతులు వుండవు,దేనివల్ల కొనుగోలుదారులు, పక్కనే అన్ని అనుమతులు వున్న గృహాల వారికీ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పేద ప్రజల జీవనోపాధికోసం ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూములలో ప్లాట్లు వేసి అమ్మకాలు జరగడం చట్టరీత్యా నేరం అయినా, అధికారులు అండదండలతో అన్ని జరిగిపోతున్నాయి. వీటిని అమ్మడం కొనుగోలు చేయడం చెల్లదని తెలిసిన అమ్మేవారు అమ్మడం-కొనేవారు కొనడం జరుగుతుంది. ఈ విషయం నేరం, అనుమతులు చెల్లదని మున్సిపల్ అధికారులకు తెలిసిన ఇల్లు కట్టడానికి అనుమతులు, నెంబర్లు కేటాయిస్తున్నారు. ఇందుకు గాను లక్షల రూపాయలు అధికారులు దండుకుంటున్నారు.

పాస్తాపూర్, రంజోల్, హోతి, చిన్న హైద్రాబాద్ గ్రామాలు కొత్తగా పురపాలికలో కలిసాయి. ఈ గ్రామాల్లోని అసైన్డ్‌మెంట్ భూముల్లో ఎక్కువశాతం అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ప్రభుత్వ రాబడికి గండి:...విలువైన ప్రాపర్టీలకు తక్కువ అసెస్మెంట్ వేసి, దానికి ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచాలు పుచ్చుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

వీళ్ల ధన దాహానికి అడ్డుకట్ట వేసేది ఎవరు?లక్షల రూపాయలు చేతులు మారుతున్నా ఉన్నతాధికారులు నిద్రమత్తులో ఉన్నారా లేక తెలిసీ చూడనట్లు నటిస్తున్నారా అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని పగటి పూటే దోచుకుంటున్న ఈ 'అసెస్మెంట్ దందా'పై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

మున్సిపాలిటీలో జరిగిన ప్రతి అసెస్మెంట్‌పై సమగ్ర విచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు మరియు విజిలెన్స్ విచారణ జరిపించాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎస్ఐఆర్ నమోదు శాతం పెంచాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రాపురం, జూలై 29(జనంసాక్షి):** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల బూత్ స్థాయి నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ తొంట ఆంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ నమోదు శాతాన్ని సమీక్షించి, నమోదు పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఓటరు జాబితాలోని డూప్లికేట్ నమోదులను గుర్తించి తొలగించే ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 3తో ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువు ముగియనున్నందున ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త బూత్ లెవల్ అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఓటరితో ఫారాలు నింపించి నమోదు శాతాన్ని పెంచాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీడీవో క్రాంతికుమార్



**పెద్ద శంకరంపేట, జూలై 29 (జనం సాక్షి):** గ్రామాలలో వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎంపీడీవో క్రాంతి కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు. ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో విబిజీ రాంజీ పథకం కింద ఇప్పటికే మంజూరైన ఫామ్ పాంట్స్ పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎం పి ఓ జాకీర్ హుస్సేన్.. ఏపీఓ సంతోష్ కుమార్ ఈసీ నవాజుద్దీన్. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగించేవారే గురువులు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం/ అమీన్పూర్, జూలై 29 (జనం సాక్షి):** ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించేవారే గురువులని, గురువు లేని విద్య గుడ్డి విద్యతో సమానమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలో ఉన్న శ్రీ సాయిబాబా దేవాలయం, బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయి కాలనీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా ఆశీస్సులు పొందారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని, శిష్యులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే గొప్ప వ్యక్తి గురువేనని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గురువులను స్మరించుకుని వారి ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలమణి బాలరాజ్, ఐలేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు అప్రమత్తం..

- శిథిల భవనాలు ఖాళీ చేయండి
- టీటీడీ కళ్యాణ మండపంలో పునరావాస కేంద్రం ఏర్పాటు
- మున్సిపల్ కమిషనర్ సాయికుమార్



**నర్సాపూర్ జూలై 29 (జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారు వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించుకోవాలని, పూర్తిగా శిథిలమైన భవనాలను తొలగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల కోసం టీటీడీ కళ్యాణ మండపంలో తాత్కాలిక పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భారీ వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక మాన్సూన్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా శానిటేషన్ ఇన్‌చార్జి సల్ల మురళి (9440220362), వర్క్ ఇన్‌స్పెక్టర్ వినీత్ (9494930934)లను వెంటనే సంప్రదించాలని కోరారు.

పట్టణ ప్రజలు శిథిలావస్థలో ఉన్న భవనాలు, విద్యుత్ స్తంభాలు, మురుగు కాలువలు, నీటి గుంతలకు దూరంగా ఉండాలని, చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పంపరాదని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో మున్సిపల్ మేనేజర్ వైట్ల మధుసూదన్, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భగలాముఖి శక్తిపీఠంలో గురు పౌర్ణమీ పూజలు

- యజ్ఞంలో పాల్గొన్న భక్తులు... వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**శివ్వంపేట, జూలై 29 (జనంసాక్షి):** శ్రీ భగలాముఖి శక్తిపీఠానికి దేశ నలుమూలల నుండే కాకుండా ఉబయ రాష్ట్రాల నుండి శక్తి పీఠం కొలువైన శ్రీ భాగలముఖి అమ్మవారి యొక్కశక్తి , విశిష్టలు తెలుసు కొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే బుధవారం గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ భగలాముఖి అమ్మవారిని వివిధ రకాల పళ్ళ రసాలతో పాటు పంచామృతాలతో, పసుపు గంగాజలంతో వేదపఠనం ద్వారా అభిషేకాలు నిర్వహించారు. అలాగే రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బ స్వరూప రమేష్ గుప్తా పలువురు భక్తులు భగలాముఖి మూలమంత్ర యాగంలో పాల్గొన్నారు. ఆలయ ట్రస్టు చైర్మన్, అమ్మవారి ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ లక్ష్మి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు రక్షిత్ శర్మ కమలేష్ పండిత్ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన, హరిదార్చన హవనం, పూర్ణాహుతితో పూజలకు ముగింపు పలికారు. భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. అంతకుముందు ధ్యాన మందిరంలో కొలువైన జగద్గురులు ఆదిశంకరులు, వ్యాసమహర్షి, మేధో దక్షిణామూర్తి మూలమూర్తుల విగ్రహాలకు గంగాజాలలతో అభిషేకం చేపట్టి, అద్భుతంగా అలంకరించారు.



వ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని గురు పౌర్ణమిగా జరుపుకోవడం జరుగుతుందని అమ్మవారి ఉపాసకులు, ట్రస్ట్ చైర్మన్ బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ భక్తులకు తెలియజేశారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ట్రస్టీ పర్యవేక్షణలో షామియానాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు ఏర్పాటు చేశారు. ఫిఠానికి వచ్చిన భక్తులకు నగరంలోని సుచిత్ర ప్రాంతానికి చెందిన ఆలూరి క్రాంతి కుమార్ - శాలిని దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ సర్పంచ్, స్థల దాత పబ్బా రమేష్ స్వరూప దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, వెంకటరమణ శర్మ, జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, పబ్బా మహేష్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రాజీపేట వెంకటేశ్వర్, గైనిబైటి ప్రవీణ్ గౌడ్, నాయకులు బాసంపల్లి పోచగౌడ్, కొండల్, శేఖర్ పీఎంజీ యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది

## లయన్ డాక్టర్ ఎండ్రెల్లి వెంకటస్వామికి ఘన సన్మానం




**తూప్రాన్, జులై 29 (జనంసాక్షి):** తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో హైకోర్టు సీనియర్ న్యాయ వాది, ప్రముఖ సామాజిక సేవ కుడు లయన్ డాక్టర్ ఎండ్రెల్లి వెంకటస్వామి గారిని రిలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయ నకు శాలువా కప్పి, జ్ఞాపిక అంద జేసి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండ్రెల్లి సాయిబాబా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ జానకిరామ్ సీఆర్, లయన్ పచ్చిమట్ల మల్లేష్ గౌడ్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ కొక్కొండ చంద్రశేఖర్ రెడ్డి, రాధిక దయాగ్నస్టిక్ యజ మాని లయన్ రాజు, సీనియర్ జర్నలిస్ట్‌లు పూర్ణరాజు, గడ్డం ప్రశాంత్ కుమార్‌తో పాటు పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుచేయాలి

- గుమ్మడిదలలో పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్



**గుమ్మడిదల, జులై 29 (జనంసాక్షి):** గుమ్మడిదల మండలంలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్ బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లా డుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం ఉండే కంది, మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తులో ఎల్‌నినో ప్రభావం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉన్నం దున అధిక నీటి అవసరం ఉండే వరి, చెరకు వంటి పంటల సాగును తగ్గించాలని రైతు లకు సూచించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ వానాకాలంలో కంది, మొక్కజొన్న, కూర గాయల సాగు విస్తీర్ణం పెరగడం అభినంద నీయమని పేర్కొన్నారు.

మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాస రావు మాట్లాడుతూ, ప్రస్తుతం మండలంలో సుమారు 700 ఎకరాల్లో కంది, 1,200 ఎక రాల్లో మొక్కజొన్న, 300 ఎకరాల్లో కూర గాయలు, 1,500 ఎకరాల్లో వరి సాగులో ఉన్నట్లు తెలిపారు.

రైతులకు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

ఈ పర్యటనలో పీఏసీఎస్ చైర్మన్ సంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధి కారులు ఎం. సుమిత, కె. వందన, రైతులు పాల్గొన్నారు.

## సూపర్ ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలే రక్షణ

- జల సంరక్షణకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి
- చౌటకూర్ మండలంలో ఘనంగా జలసిరి ప్రత్యేక గ్రామసభలు

**చౌట్కూర్, జులై 29 (జనంసాక్షి):** రాబోయే సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలే ఏకైక రక్షణ అని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కే.శంకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండ లంలోని చౌటకూర్, వెంకట కృష్ణాపురం, తాడ్దన్ పల్లి గ్రామపంచా యతీల్లో నిర్వహించిన జలసిరి ప్రత్యేక గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై

ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ పసిఫిక్ మహా సముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జూలై నెల ముగుస్తున్నప్పటికీ ఇంకా అనేక చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండలేదని, అందు కే ప్రతీ నీటి బొట్టును సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**భూగర్భ జలాల పెంపుదలే జలసిరి లక్ష్యం...**

వర్షపు నీరు వృథాగా వాగులు కాలువల గుండా వెళ్లిపోకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భూగర్భ జలమట్టాన్ని పెంచడమే జలసిరి కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.



**ప్రతి ఇంట్లో ఒక ఇంకుడు గుంత...**

గృహాల్లో వాడిన నీరు, వర్షం పడినప్పుడు పైకప్పుల నుంచి వచ్చే నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి మళ్లించాలి. దీనివల్ల భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తదు.

**ప్రతి రైతుకు ఒక పంటకుంట...**

రైతులు తమ వ్యవసాయ భూముల్లో తప్పనిసరిగా పంటకుంటలు (ఫార్మ్ పాండ్స్) నిర్మించుకోవాలి. ఇది భూగర్భ జలాలను పెంచడంతో పాటు పంటలకు సాగునీటి లభ్యతను మెరుగుపరుస్తుంది. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, గ్రామాల్లోని ప్రతీ ఒక్కరూ జల సంరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు పార్శ్యల రామిరెడ్డి, గణేష్, పమేనోళ్ల అంజమ్మలతో పాటు పంచాయతీ కార్యదర్శులు సిద్దమ్మ, సందీప్ గౌడ్, ఉపాధి హామీ ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ పథకం సిబ్బంది, స్థానిక రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

- ఆర్.డి.ఓ రమాదేవి



**అల్లాదుర్గం, జులై 29 (జనంసాక్షి):** భూభారతి భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని ఆర్.డి.ఓ రమాదేవి అన్నా రు. మండల పరిధిలోని చేవెళ్ల రైతు వేదిక లో నిర్వహించిన భూభారతి భూముల రీ-సర్వే గ్రామ సభకు మెదక్ ఆర్డీఓ రమాదేవి, రెవెన్యూ, సర్వే శాఖల ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ భూ రీసర్వేతో రైతులకు భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి తగాదాలు రాకుండా స్పష్టమైన డిజిటల్ సరిహద్దులను చూపించి రైతుకు భూధార్ నంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ భూ భారతి భూ రీ సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా చేపడుతున్న ఈసర్వేకు క్షేత్రస్థాయిలో రైతులు సర్వే బృందాలకు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి కిషన్, తహశీల్దార్ మల్లయ్య, మండల సర్వేయర్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజేష్ కుమార్, గ్రామ సర్పంచ్ మచ్చెందర్, బహిరన్ దిబ్బ, సర్పంచ్ వీరప్ప పాల్గొన్నారు.

## లలిత పరమేశ్వరి దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు



**తూప్రాన్, జులై 29(జనంసాక్షి):** తూప్రాన్ పట్టణ శివారులోకల వెంకటాపురంలో వెల సిన శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో శ్రీ వ్యాస పౌర్ణమి సందర్భంగా విశేష పూజ లు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భం గా ఆలయ నిర్మాత సోమయాజుల రవీందర్ శర్మ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, అమ్మవారి చతుష్షష్ట్యుపచార పూజ, శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర సహిత ,1370 వ చండీయాగము, అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం, సోమ యాజుల రవీంద్ర శర్మ శిష్యులచే వారికి పాదపూజ తదితర కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సేవా భాగ్యం అనిర్వచనీయం



**శివ్వంపేట, జులై 29 (జనంసాక్షి):** సంపాదనలో కొంత భాగాన్ని గ్రామ సేవా కార్యక్రమాలకు వినియో గించడం అనిర్వచనీయమని సర్పంచ్‌లు ప్రవీణ్ గౌడ్, రాజీపేట వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శివ్వంపేట మండలం చండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి కుమారుడు అచ్యుత్ రెడ్డి చండి గ్రామ అవసరాల కోసం 25 ఎస్ఈడి లైట్‌లను బుధవారం గ్రామ సర్పంచ్ గినిబైటి ప్రవీణ్ గౌడ్‌కు అందజేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం పట్ల సేవా తత్పురుష భావం తో పాటుగా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిం చాలని మంచి ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన దాత అచ్యుత్ రెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు, వార్డ్ సభ్యులు సందిలా శ్రీనివాస్ గౌడ్, సాలెహ్, అబ్దుల్ లతీఫ్, కర్రె వీరేష్, గ్రామస్తులు కమ్మరి దేవేందర్, నిజ్జని ఆంజనేయులు తదితరు లు పాల్గొన్నారు.

## వేద పండితులకు బీజేపీ ఎండోమెంట్ ఘన సన్మానం



**శివ్వంపేట, జులై 29 (జనంసాక్షి):** గురు పూర్ణిమ, వ్యాస పౌర్ణమను పురస్కరించుకొని, శివ్వంపేట మండలం లోని చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవ దత్తు శర్మ, పూజారులు దేవి శ్రీ ప్రసాద్ శర్మ, ప్రభురాజ శర్మలకు అలాగే మండల కేంద్రమైన శివ్వంపేట లోని భగలాముఖి శక్తిపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, పూజారులు రక్షిత్ శర్మ, కమలేష్ పండిట్ లకు, గూడూరు శ్రీ గురుపీఠంలో ఆలయ ధర్మాధికారి, శివ ఉపాసకులు శాస్త్రుల వామన శర్మలకు బుధవారం బిజెపి ఎండోమెంట్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ కవిత, జిల్లా కన్వీనర్ విజయ్, నాయకులు వీరా రెడ్డి, కృష్ణ, ప్రసాద్, నవీన్, శ్రీశైలంలు వారిని కలిసి పేద పండితు లను శాలువాలతో సత్కరించి, గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు అంసానిపల్లి నర్సింహా రెడ్డి, యాదగిరి రావు, సీనియర్ జర్నలిస్టులు వజ్జ రాజు, పోల్దాస్ వెంకట్ స్వామి భక్తులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన మండల అధికార బృందం



**మునిపల్లి, జులై 29 (జనంసాక్షి):** మునిపల్లి మండలం బుదేరాలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను మండల ప్రత్యేక అధికారి ఎస్.బి. రామాచారి, డీఎల్పీఓ అనిత, ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి, ఎంపీఓ శ్రీకృష్ణ కుమార్, సూపరింటెండెంట్ రామలింగం, పంచాయతీ కార్యదర్శి నరసింహులు కలిసి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి బాగున్నాయని అధికారులు మెచ్చుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పుణ్య శైలజతో మాట్లాడి భోజనశాల నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెను తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రస్తుత వాతావరణానికి తగ్గట్టే పంటలు సాగు చేయాలి

- రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో డాక్టర్.సతీష్



**నర్సాపూర్, జులై 29 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండలంలోని ఆవంచ రైతు వేదికలో బుధవారం విత్తన మేళా నిర్వహించారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకేచోట అందుబాటులో ఉంచారు. మేళాలో కూరగాయలు, మొక్కజొన్న, జొన్న, కందులు, పెసర్లు, పశుగ్రాస విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ విక్రయానికి ఏర్పాటు చేశారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టీఆర్‌వీకే) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జొన్నలు, కందులు, మినుములు, పెసర్లు, కూరగాయల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆరుతడి పంటల ప్రాధాన్యం, సాగులో పాటించాల్సిన మెళకువలను వివరించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ వినియోగ విధానం, వాటి ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్రవంతి కరుణాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు లావణ్య, తేజస్విని, రాజశేఖర్, దుర్గాప్రసాద్, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## కూరగాయలకు వెళ్లి.. అనంత లోకానికి



**పాపన్నపేట, జూలై 29 (జనంసాక్షి):** కూరగాయలకు వెళ్లి ఓ వ్యక్తి తిరిగి రాని లోకానికి వెళ్ళాడు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా లక్ష్మీనగర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. యూసుఫ్ పేట గ్రామానికి చెందిన బోల వెంకటేశం (42) వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. మంగళవారం సాయంత్రం కూరగాయలు తీసుకురావడానికి ఇదే గ్రామానికి చెందిన రవితో కలిసి తన టీవీఎస్ ఎక్సెల్ పై పొడిచన్ పల్లి గేటు వద్దకు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో లక్ష్మీనగర్ గ్రామ శివారు లోకి రాగానే వెనక వైపు నుంచి వచ్చిన బొలెరో ట్రాలీ వాహనం వీరిని ఢీ కొట్టడంతో కింద పడ్డారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు గమనించి వెంకటేశం అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## విద్యుత్ షాక్‌తో జెర్సీ ఆవు మృతి



**చేర్యాల, జులై 29 (జనం సాక్షి):** విద్యుత్ షాక్‌కు ఓ ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు శనిగరం పోషాక్ తెలిపిన వివరాల ప్రకారం.. తన పాడి జెర్సీ రోజువారి మాదిరిలాగే మంగళవారం సాయంత్రం తన వ్యవసాయ భావివద్ద మేత మేస్తుండగా ట్రాన్స్ఫార్మర్ నిర్లక్ష్యంగా కిందికి ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ. 1.20 లక్షలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు వాపోయాడు.

## వైభవంగా గురు పౌర్ణమి వేడుక



**పాపన్నపేట, జూలై 29 (జనంసాక్షి):** మండల కేంద్రం పాపన్నపేటలో గురు పౌర్ణమి వేడుక వైభవంగా జరిగింది. బుధవారం సాయిబాబా ఆలయంలో 108 లీటర్ల ఆవు పాలాభిషేకం నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలు, పూలమాలతో అలంకరించారు. పూజారి విశ్వనాథ శర్మ విశేష పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు పాలాభిషేకంలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఈసందర్భంగా కొత్త లింగాయి పల్లి గ్రామానికి చెందిన కొత్త విశాంత్ గుప్తా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## బోనాల మహోత్సవానికి
## కంఠరెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం



**మెదక్ టౌన్, జులై 29, (జనంసాక్షి):** మెదక్ పట్టణంలోని సూర్యవంశ అరెకటికె సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 4న నిర్వహించనున్న శ్రీ నల్ల పోచమ్మ-ముత్యాలమ్మ బోనాల మహోత్సవానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని అరేకటికే సంఘం సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బోనాల మహోత్సవానికి విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, చంద్రమోహన్ గౌడ్, కిరణ్ గౌడ్, కసిరెడ్డి మాణిక్యం రెడ్డి, సంగు స్వామి, కౌన్సిలర్ గౌస్, అరేకటికే సంఘం సభ్యులు ధర్మాకర్ బన్సీలాల్, ధర్మాకర్ శ్రీనివాస్, ధర్మాకర్ సజన్‌లాల్, ధర్మాకర్ నర్సోజి, ధర్మాకర్ సతీష్, ధర్మాకర్ శివాజీ, ధర్మాకర్ గోవింద్, ధర్మాకర్ ప్రవీణ్, ధర్మాకర్ సందీప్, ధర్మాకర్ కన్నయ్య, ధర్మాకర్ శ్రీకాంత్, ధర్మాకర్ క్రాంతి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్న ఆవుల రాజిరెడ్డి



**హత్నూర, జూలై 29 (జనంసాక్షి):** గురుపౌర్ణమి సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి బుధవారం హత్నూర మండలం మధుర గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకున్న ఆయన, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. గురుపౌర్ణమి ఆధ్యాత్మికతకు, గురువుల గొప్పతనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ 6వ వార్డు పర్యటన వర్షాల ప్రభావంపై సమీక్ష



**మెదక్ టౌన్, జూలై 29 (జనంసాక్షి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మెదక్ మున్సిపాలటి పరిధిలోని 6వ వార్డులో మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కానుగు రాధిక భూపతి రాజు గారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్యంగా వర్షాల వల్ల ఏర్పడిన పారిశుద్ధ్య సమస్యలు, శిధిలావస్థలో ఉన్న గృహాలు, దెబ్బతిన్న రహదారులు, వీధి దీపాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలంచి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ పర్యటనలో మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్ గారు, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి హరిత, కాంగ్రెక్ నాయకులు సంగ శ్రీకాంతే తదితరులు పాల్గోన్నారు.

వర్మాల అనంతరం ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలంచి, తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేసిన చైర్పర్సన్ కానుగు రాధిక గారు, కమిషనర్ నవీన్ గారు మరియు మున్సిపల్ అధికారులను స్థానిక కాలనీవాసులు అభినందించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులు హామీ ఇచ్చారు.

## పురుగుల మందు తాగి
## చికిత్స పొందుతూ మహిళ మృతి

ఉప్పునుంతల జనం సాక్షి: ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురైన ఓ మహిళ పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని తాడూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పుట్ట మహేష్ తెలిపిన వివరాల ప్రకారం..

తాడూరు గ్రామానికి చెందిన గుండెమోని పర్వతమ్మ (43), యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళ, కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ కల్లు సేవించేది. ఈ విషయమై కుటుంబ సభ్యులు ఆమెను మందలించడంతో మనస్తాపానికి గురై ఈ నెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది.

విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో ఆమె మృతి చెందింది.

మృతురాలి కుమార్తె బూరం శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## ఉచిత కంటి శిబిరంలో 78 మందికి కంటి పరీక్షలు

- 35 మందికి కంటి ఆపరేషన్లు



**నాగర్‌కర్నూల్, జూలై 29 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరంను ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 35మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు,మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు ప్రతి రోజు నిత్య భోజనంలో విటమిన్-ఏ తో కూడిన ఆహార పదార్థాలు క్యారెట్, ఆకుకూరలు, చేపలు అధిక మొత్తంలో భుజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి. శ్రీనివాస్, మలిపెద్ది సురేష్, సాయి, రోగులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



**కోహెడ, జూలై 29 (జనంసాక్షి):** మండలంలో సర్ మండల ప్రవాస్ యోజన 24.గంటల సంయోజకుల పర్యటనలో భాగంగా రెండవ రోజు బుధవారం బిజెపి కోహెడ మండల కమిటీ కార్యవర్గం, అపైస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కోహెడ తహసిల్దార్‌కు మండలంలోని పోలింగ్ బూత్ కమిటీల పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే శక్తికేంద్రాల ఇంఛార్జీలతో సమావేశం నిర్వహించారు. తర్వాత రాష్ట్రీయ స్వయం సేవక్‌తో ముచ్చటించి మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమాన్ని సర్ నియోజకవర్గ బి ఎల్ ఏ 1 కోహెడ మండల సంయోజకులు గుర్రాల లక్ష్మారెడ్డి పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, బిజెపి సర్పంచ్ లు మ్యాకల స్వర్ణలత -సురేందర్ రెడ్డి,కాతం ఆమూల్య రాజశేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెర్యాల సాగర్ రావు, ఖమ్మం సతీష్, మండల ఉపాధ్యక్షులు దావ శేఖర్, తూటి బాపురెడ్డి, సామల గిరిధర్, అందవేని రాములు, మండల కార్యదర్శులు రాగుల మహేష్, జోగు చంద్రమౌళి, దానవేన రాజయ్య, కోశాధికారి బండ సుమన్, సోషల్ మీడియా కన్వీనర్ గుగ్గిళ్ల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అన్నాడి మధుసూదన్ రెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి,తదితరులు హాజరయ్యారు.

# చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

• సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి



సంగారెడ్డి, జూలై 29(జనంసాక్షి): తెలంగాణ చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీడీసీ చైర్మన్, చక్కెర పరిశ్రమ పునరుద్ధరణ కమిటీ సభ్యుడు గడీల రాంరెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కమిటీ సమావేశంలో రాష్ట్ర చక్కెర పరిశ్రమల సంచాలకులు, కమిటీ చైర్మన్ సంజయ్ జాజుకు వినతిపత్రం అందజేశారు. చెరుకు పంటకు టన్నుకు రూ. 1,000 బోనస్, విత్తన రాయితీ, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, వ్యవసాయ యంత్రాలకు రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నాణ్యమైన చెరుకు విత్తనాలను రైతులకు అందించి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చాకరిమెట్ల వేలం 11 లక్షల 21 వేలు

• దక్కించుకున్న శ్రీకాంత్ రెడ్డి



శివ్వంపేట, జూలై 29 (జనంసాక్షి): ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రముఖ దివ్య పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం చాకరిమెట్లలో బుధవారం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు, భక్తుల సమక్షంలో, కొబ్బరికాయ విక్రయ, పూజ సామాగ్రి వేలము పాటలు నిర్వహించారు. బహిరంగ వేలము నిర్వహించగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఏ. శ్రీకాంత్ రెడ్డి అత్యధిక పాట 11 లక్షల 21 వేలతో కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి షాపు వేలాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ ఆంజనేయ శర్మ గారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా పరిశీలకులు రంగారావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సారా శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ నారాయణ రావు, ఉప సర్పంచ్ పాపయ్య చారి, సిబ్బంది రామకృష్ణ, గ్రామస్థులు నర్సింగ్ రావు, రామచంద్రయ్య రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో

# పారదర్శకతకు బీజేపీ సూచన..



మహమ్మదాబాద్,జూలై 29 (జనంసాక్షి): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి,అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు శరత్ కుమార్ రెడ్డి.అధికారులను కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల ప్రవాస్ అభియాన్‌లో భాగంగా బుధవారం నాడు మహమ్మదాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.మండల అధ్యక్షుడు మూసా నరసింహ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు శరత్‌కుమార్‌రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు కుర్వ కృష్ణ,బీఎల్ఏ,బీఎల్‌వోలతో కలిసి సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి దరఖాస్తును పరిశీలించి పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి.అవసరమైన సవరణలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వెంకటరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్

# వేగవంతం చేయాలి

• సీఈఓ సుదర్శన్ రెడ్డి

సంగారెడ్డి, జూలై 29(జనంసాక్షి): ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఎస్ఐఆర్ పురోగతి, డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమీక్ష నిర్వహించారు. బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు,ఏఈఆర్‌వోలు,సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా పరిశీలించాలని, లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 76.90శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

## శ్రీకృష్ణ చక్ర 91వ మహాయాగంలో ఎమ్మెల్యే కసిరెడ్డి

• మహాయాగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



కల్వకుర్తి,జూలై 29,(జనంసాక్షి): కల్వకుర్తి పట్టణంలో గత పది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ చక్ర 91వ మహాయాగం మూడో రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ దర్శనం చేసుకుని,వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని యజ్ఞాశీర్వాదాలు స్వీకరించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,సుభిక్షంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ముంబై రిలయన్స్ సంస్థ ప్రతినిధులు



చేర్యాల, జూలై 29(జనంసాక్షి): వీరన్నపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-3ని రిలయన్స్ సంస్థ ప్రతినిధులు ముంబై నుండి విచ్చేసి సందర్శించారు. రిలయన్స్ సంస్థ అంగన్వాడీ సెంటర్లకు అనేక విధాలుగా సహాయం చేస్తున్న క్రమంలో వీరన్నపేట అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం సందర్శించి విద్యార్థులకు ఆహ్లాద పరిచే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ శివశంకర్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, వార్డ్ సభ్యులు, సూపర్వైజర్ నాగమణి అంగన్వాడీ టీచర్ జానకి, చిన్నారుల తల్లిదండ్రులు, ఆశా వర్కర్లు, సీఆర్పీ శ్రీమతి స్వప్న పాల్గొన్నారు. అంగన్వాడీ సెంటర్--3లో టీచర్ జానకి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఎంతో విజయవంతంగా సాగడంతో వారు ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వార్డు పరిశుభ్రత ప్రజల ఆరోగ్యం



తూప్రాన్, జూలై 29 (జనంసాక్షి): తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్‌లోని రోడ్డు పక్కన ఉన్న పిచ్చి గడ్డిని మునిసిపల్ డోజర్ సాయంతో తొలగించిన కౌన్సిలర్ జైపాల్ నాయక్ బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు సలకరాజేశ్వర్ శర్మ తో కలిసి పుట్టకోట స్కూల్ నుంచి కింద వాడకట్టు వరకు రోడ్డు పక్కన ఉన్న పిచ్చి గడ్డిని రోడ్డు పైన ఉన్న మట్టిని మునిసిపల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించి పిచ్చి గడ్డిని తొలగించారు. వారు మాట్లాడుతూ వానకాలం సీజనల్ వ్యాధి సోకే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి చుట్టుపక్కన నీళ్ళు ఆగకుండా పరిశుభ్రత ఉంచుకోవాలని కోరారు. వార్డులోనికి క్రీడా ప్రాంగణం వెళ్లే దారిలో నీళ్లు ఆగుతున్నాయని దీని పై అధికారులు దృష్టికి తీసుకెళ్లామని అది కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మెదక్ జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ నాగరాజు యాదవ్ మైనార్టీ నాయకులు హైమద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్‌లో గురుపౌర్ణమి ఉత్సవాలు..



పెద్ద శంకరంపేట, జూలై 29 (జనం సాక్షి): పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో బుధవారం గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వి.శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువులు చూపిన మార్గంలో పయనించాలన్నారు. సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే వ్యక్తి గురువని గురువు యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల ప్రబంధకారిని మండల విద్యాధికారి మీ శేఖర్ రిటైర్డ్ విద్యాధికారి వెంకటేశం లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు బొడ్డ ప్రకాశం, రవివర్మ ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ, ఆచార్యులు శ్రీనివాస్ మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తకాల నుంచి ప్రాక్టికల్స్ వైపు ఐటీ రంగంలో దూసుకెళ్లేలా విద్యార్థులకు టెక్నాలజీ శిక్షణ

• విద్యార్థులకు అవగాహన కల్పించిన సోహమ్ అకాడమీ నిపుణులు



చౌటుప్పల్, జూలై 29(జనంసాక్షి): జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సుల్తాన్‌పూర్‌లోని శిక్షణ మరియు ఉపాధి కల్పన విభాగం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ సెల్ ఇన్నిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఐఐసి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ అంశంపై ఒకరోజు ప్రాక్టికల్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్కు చెందిన నిపుణులైన రోబోటిక్స్ ట్రైనర్లు విద్యార్థులకు రోబోటిక్స్ మౌలిక సూత్రాలు, సెన్సర్లు, యాక్చుయేటర్లు, కంట్రోలర్లు, రోబోటిక్ వ్యవస్థల రూపకల్పన, ప్రోగ్రామింగ్, అలాగే పారిశ్రామిక రంగంలో వాటి వినియోగం పై ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో బిటెక్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు రోబోట్ల నిర్మాణం, నిర్వహణ, ప్రోగ్రామింగ్ వంటి అంశాల్లో ప్రత్యక్ష అనుభవాన్ని పొందడంతో పాటు రోబోటిక్స్‌లోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. విశ్వనాథ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. శిక్షణ మరియు ఉపాధి కల్పన అధికారి డా. ఎం. శైలజ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే రోబోటిక్స్ అవగాహన శిక్షణ కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సాంకేతిక నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

## రామాయంపేటలో కొత్త పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని బిజెపి వినతి

- **ఓటర్ల సౌకర్యం కోసం అదనపు పోలింగ్ బూతులు**
- **బూత్‌లు 76, 77తో పాటు వెంకటాపూర్ (ఆర్) బూత్ 115 రేషనలైజేషన్‌కు డిమాండ్**



**రామాయంపేట, జూలై 29 (జనంసాక్షి):** రామాయంపేట పట్టణం, మండలం లో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియలో గుర్తించిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నంబర్లు 76, 77తో పాటు రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామం బూత్ నంబర్ 115ను వెంటనే రేషనలైజేషన్ చేసి కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. రామాయంపేట మున్సిపాలిటీలోని బూత్‌లు 76, 77లో ఒక్కో బూత్‌కు సుమారు 1,300 మంది ఓటర్లు ఉండటంతో పోలింగ్ సమయంలో తీవ్ర రద్దీ ఏర్పడుతోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. తగిన వసతులు లేకపోవడం, ఓటింగ్ ప్రక్రియ ఆలస్యమవడం వల్ల ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల ఈ బూత్‌లను విభజించి అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, రామాయంపేట మండలంలోని వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ప్రస్తుతం బూత్ నంబర్ 115 ఒక్కటే ఉండటంతో గ్రామ ప్రజలందరూ ఒకే కేంద్రంలో ఓటు వేయాల్సి వస్తోందని, ప్రతి ఎన్నికల్లో భారీ రద్దీ కారణంగా ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా అదనపు పోలింగ్ బూత్‌ను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రామాయంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ ఆధ్వర్యంలో రామాయంపేట ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, దంతపల్లి సర్పంచ్ బాలరాజ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నవత్ రాజేంద్రప్రసాద్, మండల ప్రభారి రంజిత్ రెడ్డి, పట్టణ ప్రభారి గడ్డం కాశీనాథ్, మాజీ సర్పంచ్ వెలుముల సిద్ధరాములు, సీనియర్ నాయకులు రమణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు కన్నయ్య, నాయకులు నాగరాజు, వెంకటి, నితిన్, సంతోష్, బాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటుపై ఎన్నికల సంఘం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కోరింది.

## వెల్దండలో నేడు సర్వసభ్య సమావేశం

- **హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**వెల్దండ, జులై 29 (జనంసాక్షి):** వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం జూలై 30న జనరల్ బాడీ, సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సులోచన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమీక్ష సమావేశమునకు మండల స్థాయి అధికారులు, అన్ని శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులు ప్రగతి నివేదికతో హాజరుకావాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు సకాలంలో తప్పకుండా హాజరుకావాలని తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తల్లికి శ్రద్ధాంజలి



**గుండుమాల్, జులై 29(జనంసాక్షి):** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి కీ.శే పట్నం రుక్కమ్మ చిత్రపటానికి ఈరోజు షాబాద్‌లో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండుమల్ మండలానికి చెందిన నాయకులు కాటి రవీంద్ర గౌడ్, తిరుపతి.డిష్ రాజు, మల్లేష్ యాదవ్, రమేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొని కీ శే రుక్కమ్మ సేవలను స్మరించుకున్నారు. ఆమె కుటుంబానికి అందించిన మార్గదర్శకత్వం, సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నాయకులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కలుసుకుని వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చి, కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## జీవితాల్లో మంచిదారులు చూపించే వారే గురువులు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, జూలై 29 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి జ్ఞన జ్యోతిని వెలిగించేవాడు గురువని, గురువు లేని విద్య గుడ్డి విద్య అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని బీరంగూడ డివిజన్ పరిధిలోని సాయి కాలనీ సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన గురుపూర్ణిమ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, తమ శిష్యులను అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే గొప్ప వ్యక్తి గురువు అని అన్నారు. గురు పౌర్ణమి రోజు ప్రతి ఒక్కరూ తమ గురువుల ఆశీర్వాదం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలమణి బాలరాజ్, ఐలేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలి

- **ఎస్ఐ పుట్ట మహేష్**




**ఉప్పునుంతల,(జనంసాక్షి):** నేడు ఉప్పునుంతల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభల్లో ప్రజలు శాంతి యుతంగా పాల్గొని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఉప్పునుంతల ఎస్ఐ పుట్టమహేష్ విజ్ఞప్తి చేశారు. గ్రామసభల సందర్భంగా ఎలాంటి వాగ్వాదాలు, గొడవలు, రాజకీయ విభేదాలు లేదా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడకుండా అధికారులతో సహకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు.


శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు లేదా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగేలా ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## ఇంటి తాళం పగులగొట్టి రూ.30 వేల నగదు చోరీ



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** ఉప్పునుంతల మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి రూ.30 వేల నగదును అపహరించిన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ పుట్ట మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన భూరం నారమ్మ మంగళవారం సాయంత్రం పొలం నుంచి ఇంటికి వచ్చి రైతు భరోసా పథకం కింద వచ్చిన రూ.30 వేల నగదును ఇంట్లో భద్రపరిచి తాళం వేసింది. అనంతరం రాత్రి భోజనం చేసిన తర్వాత ఇంటికి తాళం వేసి తన బంధువైన సత్యరాములు ఇంటికి వెళ్లి నిద్రించింది. బుధవారం ఉదయం సుమారు 6.30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టబడినట్లు గుర్తించింది. ఇంట్లో భద్రపరిచిన రూ.30 వేల నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో శ్రీనివాసుని కళ్యాణం



**మల్దకల్,జులై 29 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం దేవాలయంలో పూజలు అర్చనలు నిర్వహించారు. కళ్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణాన్ని వేద పండితుల వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని జరిపించిన దాతలు మిట్టదొడ్డి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి దంపతులు, శేషంపల్లి గ్రామానికి చెందిన ధర్మారెడ్డి దంపతులు కళ్యాణం జరిపించారు. అలాగే సాయంత్రం శ్రీ స్వామివారి రథోత్సవ సేవను నాగంపల్లి సరోజమ్మ దౌలన్న,తాటికుంట డాక్టర్ ఎన్ సుప్రజారెడ్డిలు రథోత్సవ సేవ జరిపించారు. అనంతరం కళ్యాణం రథోత్సవం జరిపించిన భక్తులకు స్వామివారి శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శశాంక దాస్, అర్చకులు రమేష్, రవి, ప్రద్యుమ్న, వాల్మీకి పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.75 వేల విరాళం

**వెల్దండ, జులై 29 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ శివాలయం, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి దాతలు విరాళాన్ని అందించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. ఆలయ నిర్మాణ పనులలో భాగంగా గ్రామానికి చెందిన కొండోజు కృష్ణమూర్తి చారి బుధవారం హైదరాబాదులోని తన నివాసంలో రూ.75 వేల రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతను అభినందించారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రామచంద్రయ్య,విష్ణువర్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, అల్లె సందీప్ కుమార్, పురుగుల లాలయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## హెచ్.పి.వి వ్యాక్సినేషన్



**మల్దకల్, జూలై 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బుధవారం 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల మధ్యన వయస్సు గల ఆడపిల్లలకు హెచ్ పివి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో డాక్టర్ ఉషారాణి వ్యాక్సిన్ వల్ల లాభాల గురించి వారికి వివరించి వారికి వ్యాక్సిన్ వేయడం జరిగింది. హెచ్‌పివి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారణ నిమిత్తం ఇచ్చేవ్యాక్సిన్ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి వైద్యురాలు డాక్టర్ ఉషారాణి సిబ్బంది సూపర్వైజర్లు శ్రీధర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్లో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



**వెల్దండ, జూలై 29 (జనంసాక్షి):** వెల్దండ మండలం గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కల్వకుర్తి లో గురుపూర్ణిమ వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల మహోన్నత సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు సంగీతం, నృత్యం, వాద్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కోడం భాస్కర్, స్వరాలయ అకాడమీ ఫైన్ ఆర్ట్స్ ఉపాధ్యాయ బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత మరియు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## జూరాల కుడి కాలువకు నీరు విడుదల... రైతుల్లో హర్షం



**దరూరు, జూలై29 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువకు బుధవారం సాగునీటిని విడుదల చేశారు.

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి గేటును ఎత్తి నీటిని విడుదల చేశారు. నీళ్లు రావడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిలో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని నాట్ల సమయానికి నీరు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 30 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. వరి సాగును తగ్గించి, నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మరియు ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. నారాయణపూర్ డ్యామ్ నుంచి దిగువన జూరాలకు మరిన్ని నీళ్లు విడుదల కానున్నాయని చెప్పారు. నడిగడ్డ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపులను ఆన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిని విడుదల చేయడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఎల్‌నినోకు అనుగుణంగా సాగు... నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

- **నంచర్ల రైతు వేదికలో విత్తనమేళా.. రైతులకు జిల్లా వ్యవసాయ అధికాల సూచనలు**



**మహమ్మదాబాద్,(జూలై29 (జనంసాక్షి):** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు బుధవారం విత్తనమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్,పీజేటీఏయూ శాస్త్రవేత్త డాక్టర్ కళ్యాణి,మండల వ్యవసాయ శాఖఅధికారి ఏవో,నరేందర్,మాట్లాడుతూ..ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పెసర, మినుములు,నువ్వులు,పొద్దుతిరుగుడు,కూరగాయల వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయడం అనుకూలమని సూచించారు.తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో సరైన పంటల ఎంపిక ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ..ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించి.శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.విత్తన మేళాలో పాల్గొన్న రైతులు పంటల సాగు,విత్తనాల ఎంపిక,ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేందర్,పంచాయతీ కార్యదర్శులు శ్యామ్,కేశవులు,విత్తన డీలర్లు శ్రీహరి,రామకృష్ణ,రైతులు తిరుమల్ రెడ్డి,గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐబిఈలో అర్హత సాధించిన కొత్త విద్యార్థి



ALL INDIA BAR EXAMINATION - XXI

Candidate Result Card Details for AIBE-XXI | Candidate Photo & Signature

| | |
|---|---|
| NAME OF THE CANDIDATE | D MOHAN KUMAR |
| Father's/Husband's/Mother's Name | D LAXMOJI |
| ROLL NO: | |
| Enrollment Number: | |
| Application Id: | |
| Result Status: | Pass (Undertaking) |

**వెల్దండ, జులై29 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా నిర్వహించిన 21వ ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్ (ఏఐబిఈ) లో మండల పరిధిలోని కొత్త గ్రామానికి చెందిన దండోత్కర్ లక్ష్మి కుమారుడు దండోత్కర్ మోహన్ కుమార్ ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్లోని మొయినాబాద్ నందు గల భాస్కర్ లా కాలేజీలో ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. తల్లి తండ్రి వ్యవసాయ కూలీలు, బాల్యం నుంచి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి, దేశవ్యాప్త పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో సమర్థవంతమైన న్యాయవాదిగా సేవలందిస్తూ, పేదలు బడుగు బలహీనవర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. అన్యాయం జరిగిన ప్రతిచోట న్యాయం కోసం తన బాధ్యత నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

## వన్యప్రాణి వేటగాళ్లకు రిమాండ్

- **సాంబార్ జింకను వేటాడి.. మాంసం పంచుకుని తిన్న 17 మంది అరెస్టు**

**అచ్చంపేట రూరల్, జూలై 29 (జనంసాక్షి):** అడవిలో సాంబార్ జింకను వేటాడి చంపి, మాంసాన్ని ముక్కలుగా చేసి పరస్పరం పంచుకుని భుజించిన కేసులో 17 మంది నిందితులను అటవీశాఖ అధికారులు అరెస్టు చేశారు. బుధవారం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా.. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. నిందితులను కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించాలని ఆదేశించింది.

అచ్చంపేట నియోజకవర్గంలోని పద్మారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని పీర్ల దేవుని చెలక అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర తెలిపారు. పద్మారం, గోనబోయినపల్లి గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు సాంబార్ జింకను వేటాడి చంపినట్లు సమాచారం అందడంతో అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. సమగ్ర విచారణ అనంతరం 17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

**కఠిన చర్యలు తప్పవు...**

వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు మూలస్తంభాలని డీఎఫ్‌వో రేవంత్ చంద్ర పేర్కొన్నారు. వన్యప్రాణులను వేటాడటం, చంపడం, గాయపరచడం, ఉచ్చులు ఏర్పాటు చేయడం, విషప్రయోగం చేయడం, వాటి మాంసం లేదా ఇతర అవయవాలను స్వాధీనం చేసుకోవడం, నిల్వ చేయడం, కొనుగోలు, విక్రయాలు, రవాణా లేదా వినియోగం చేయడం వన్యప్రాణి (సంరక్షణ) చట్టం-1972 ప్రకారం శిక్షార్హమైన నేరాలని తెలిపారు. అటవీ జంతువులపై జరిగే ప్రతి నేరాన్ని అటవీశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, అక్రమ వేటకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నేరస్థులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని స్పష్టం చేశారు.




**సమాచారం ఇవ్వండి...**

అడవుల్లో వేట, ఉచ్చులు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం లేదా వన్యప్రాణులకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని డీఎఫ్‌వో ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అక్రమ వేటను పూర్తిగా అరికట్టేందుకు అటవీశాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ దాడుల్లో అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఎఫ్‌డీవో చంద్రశేఖర్, ఎం.ఏ. సుబూర్, ఈశ్వర్, మగ్దూం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మందా సురేఖరెడ్డికి కళారత్న అవార్డు, ఘనంగా సన్మానం



**నాగర్‌కర్నూల్, జూలై 29 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయురాలు డాక్టర్ మందా సురేఖ రెడ్డికి కళా రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్, యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ తెలంగాణ భాషా సాంస్కృతిక, పర్యాటక శాఖ సౌజన్యంతో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆమెను సన్మానించి కళారత్న అవార్డుతో సత్కరించారు. మంద సురేఖ రెడ్డి మోటివేషనల్ స్పీచ్ లు, ఆధ్యాత్మిక ప్రవచనాలు వంటి వాటితో సమాజాన్ని జాగృతం చేస్తున్నందుకుగాను ఆమెకు ఈ గుర్తింపు లభించింది. గురు పౌర్ణమి సందర్భంగా గురువు విశిష్టత, జాతి నిర్మాణంలో గురువు పాత్ర చాలా గొప్పదని సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు మూలం వేదాలు పురాణాలు ఇతిహాసాలు, ఉపనిషత్తులు వాఙ్మయ సంపద భారత జాతిని సత్యం ధర్మం అనే రెండు అంశాలపై నడిపిస్తుందని ఆమె విశ్లేషణాత్మకంగా అందించిన వ్యాసాలు ప్రసంగాలతో ఆమె ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. గురువుకు సమాజంలో ఉన్న స్థానాన్ని విశ్లేషణాత్మకంగా వివరించడంలో ఆమె చూపిన ప్రతిభ అందరిని ఆకట్టుకుంది. ప్రధాని మోడీ కలలు కన్నా విశ్వ గురు స్థానాన్ని సాధించాలంటే గురువుల, శిష్యుల శక్తి సామర్థ్యాలు దేశానికి అవసరమని శాస్త్ర సాంకేతిక విషయాలన్నీ వేదాలు ఉపనిషత్తులు భగవద్గీతలోనే ఉన్నాయని ఆమె వివరించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఫౌండర్, చైర్మన్, బిజెపి కల్చరల్ సెల్ కన్వీనర్ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కల్చరల్ కోఆర్డినేటర్ దేవాజ్ఞ, సరస్వతి శర్మ, కేవీఎల్ నరసింహారావు, తేలు విజయ, ప్రేమలత, క్షీరసాగర్, రామకృష్ణ తదితర చేతిలో మీదుగా కళారత్న అవార్డును అందించి గజమాలతో సత్కరించి మెమొంటోను అందించారు. మంద సురేఖ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. తనకు కళారత్న అవార్డు అందడం ఎంతగానో ఆనందం కలిగించిందని మంద సురేఖ రెడ్డి అన్నారు.

## మంత్రి ఆదేశాల మేరకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం



**నర్వ, జులై 29 (జనంసాక్షి):**

మండల కేంద్రంలో రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేసి, వారి కుటుంబాల ప్రభుత్వం ఆసరాగా నిలిచింది.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పాలనను చేతల్లో చూపిస్తున్న విషయాన్నీ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎమ్మార్వో మల్లారెడ్డి, మండల ఎంపీడీఓ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప నర్వగ్రామ సర్పంచ్ టి.హనుమంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డీసీసీ జనరల్ సెక్రెటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ జగన్ మోహన్ రెడ్డి మండల,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమకారుడు అంజయ్య, ఉపాధ్యాయుడు సిద్దయ్యకు మాతృవియోగం

- **రాజ్యలక్ష్మి మృతి పట్ల ఉద్యమకారుల ఫోరం నివాళులు**



చేర్యాల (జనంసాక్షి) జులై 29 : ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, రిపోర్టర్ అంబటి అంజయ్య గౌడ్, రామవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సిద్దయ్య ల మాతృమూర్తి రాజ్యలక్ష్మి (80) మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజ్యలక్ష్మి సిద్దిపేట జిల్లాలోని ఆర్.వీ.ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలియగానే చేర్యాల పట్టణంలోని వారి స్వగృహంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు వారి ఇంటికి చేరుకుని రాజ్యలక్ష్మి పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు ఎండి.జహురద్దీన్, సహాయ కార్యదర్శి బండోజు భాస్కర్, అరుట్ల బాల నర్సయ్య,1969 తెలంగాణ ఉద్యమకారులు అంబటి నర్సయ్య, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలసిరి విజయానికి అన్ని శాఖల సమన్వయం





**గద్వాల నడిగడ్డ, జులై 29 (జనంసాక్షి);** ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి నూకరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సమావేశంలో భాగంగా బుధవారము గద్వాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి నూకరాజు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలోని అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో, ఎంపీవోలు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు, వివిధ శాఖల పనుల పురోగతిపై తమ ప్రగతి నివేదికలను సమర్పించారు.

అనంతరం వ్యవసాయ శాఖ అధికారి,మిషన్ భగీరథ ఏఈ, మండల విద్యాధికారి, రెవెన్యూ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు,ఏపీఓ, ఏపీఎం,ఐసీడీఎస్ సూపర్వైజర్, పశుసంవర్ధక శాఖ అధికారి, హౌసింగ్ ఏఈ తదితరులు తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. సభ్యులు ప్రస్తావించిన వివిధ సమస్యలు, ప్రజా అవసరాలపై స్పందిస్తూ తగిన వివరణలు అందించారు. రానున్న రెండవ మండల సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తి స్థాయి ఎజెండా అంశాలతో హాజరుకావాలని, ప్రతి అధికారి తన విధులను సేవా నియమావళికి అనుగుణంగా బాధ్యతాయుతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీబీజీ రామ్–జీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మండల అభివృద్ధికి దిశానిర్దేశం

- జనరల్ బాడీలో ఎమ్మెల్యే సమీక్ష
- సత్వర పరిష్కారమే లక్ష్యం



**కల్వకుర్తి,జూలై 29,(జనంసాక్షి):** కల్వకుర్తిమండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కల్వకుర్తి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించారు. సర్పంచులు, మండలస్థాయి అధికారులు, సబ్ డివిజనల్ అధికారులతో కలిసి గ్రామాల వారీగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు అందుతున్న సేవలపై చర్చించారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా శాఖల మధ్య సమన్వయం పెంచాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈసమావేశంలో ఆర్డీవో,ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేని కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు





**గద్వాల నడిగడ్డ,జులై 29(జనంసాక్షి);** జోగులాంబ గద్వాల తాలూకా శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీని బుధవారము రోజు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మల్ల శ్రీనివాస్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు టి పి సి సి ఎస్ సి సెల్ డిపార్ట్మెంట్ నూతన వైస్ చైర్మన్ మల్ల శ్రీనివాస్ ఎస్పీ తో మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని గ్రామాలలో ఇంకా కుల వివక్ష అంటరానితనము కొనసాగుతుందని ఆ సమస్య పరిష్కార దిశగా చూడాలని, ఎస్ సి అండ్ ఎస్ టి అట్రాసిటీ కేసుల విషయంలో బాధ్యులకు రియంబర్స్మెంట్ దాదాపుగా కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉందని, నిధులు విడుదల చేయాలని కోరారు ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాసులు తెలిపారు.

## కల్హేర్‌లో త్వరలో నూతన గ్రంథాలయం ప్రారంభం

- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**కల్హేర్, జూలై 29 (జనంసాక్షి):** కల్హేర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నూతన గ్రంథాలయ భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం పరిశీలించారు. గ్రంథాలయంలో పుస్తకాల ఏర్పాటు, ఫర్నిచర్ అమరిక, ఇతర మౌలిక వసతుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. డీఎస్సీ, గ్రూప్స్, ఆర్‌ఆర్‌బీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ప్రామాణిక పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.

అలాగే పాఠకులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు నాణ్యమైన ఫర్నిచర్, లైటింగ్, తాగునీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. రోజువారీ దినపత్రికలు, మాసపత్రికలు, సాహిత్య గ్రంథాలు, నవలలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గ్రంథాలయ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజలందరూ ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల బాలికలందరికి హెచ్‌పివి టీకాకరణ

- హెచ్‌పివి టీకాకరణ పరిశీలిస్తున్న రాష్ట్ర బృందం
- జిల్లా వైద్య - ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ





**నాగర్‌కర్నూల్, జూలై 29 (జనంసాక్షి):** 14 సంవత్సరాల బాలికలు అందరికీ హెచ్‌పివి టీకాలు వేయడం ద్వారా వారు భవిష్యత్తులో గర్భాశయం ముఖద్వారం క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుగలుగుతామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కి కృష్ణ తెలిపారు. బుధవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి టీకా కరణ కార్యక్రమాన్ని రాష్ట్ర బృందం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లాలో 14 సంవత్సరాల 5986 బాలికల హెచ్పివి టీకాకరణ లక్ష్యానికి 3630 బాలికలకు 60 శాతం హెచ్ పి వి టీకాలు వేసామని, ఈ 15 రోజుల్లో 14 సంవత్సరాల బాలికలందరికి హెచ్ పి వి టీకా కరణ పూర్తి చేస్తామని డిఎంహెచ్‌ఓ తెలిపారు. బాలికల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని డిఎంహెచ్‌ఓ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బృందం సభ్యులు డేవిడ్, డాక్టర్ పృథ్వి నాగర్ కర్నూల్ జిల్లాలో హెచ్ పి వి టీకాకరణ కార్యక్రమంలో వైద్యాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది బాగా పనిచేస్తున్నారని డిఎంహెచ్‌ఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ పృథ్వి, డేవిడ్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, పెద్దముదునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వాణి, ఎం ఎల్ హెచ్ పి సాయి శ్రీ, ఏపీవో బాదం రాజేశ్వర్, డి వి ఎల్ ఎం కుమార్, విసీ సీఎం దివ్య, పర్యవేక్షణ సిబ్బంది ఫసియుద్దిన్, ప్రమీల, ఏఎన్ఎంలు శారద, ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా రెసిడెన్షియల్
# స్కూలును సందర్శించిన జిల్లా విద్యాధికారి రమేష్





**కోహెడ, జూలై 29(జనంసాక్షి):** మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల పనులను బుధవారం జిల్లా విద్యాధికారి చీరంశెట్టి రమేష్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా నిర్మాణంలో ఏఏ బ్లాక్‌లు పూర్తికావస్తున్నాయి, వాటి నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు పాఠశాల నిర్మాణము పూర్తిస్థాయిలో పూర్తి అవుతుందని సైట్ ఇంజనీర్ తెలియజేశారు. స్కూల్ మానిటరింగ్‌లో భాగంగా తంగళ్ళపల్లి ఉన్నత పాఠశాల ను కూడా సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను, మెనూ ప్రకారం పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.మహేందర్ రెడ్డి, ఎం.సురేందర్ రెడ్డి, బి.శ్రీరాములు, సి ఆర్ పి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే సమావేశానికి ఎజెండాలతో రావాలి

• స్పెషల్ ఆఫీసర్ అధికారులపై ఆగ్రహం



**మల్దకల్, జూలై 29 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జగ్గు నాయక్ అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. మండల స్థాయి అధికారులందరూ సర్పంచులు,పంచాయతీ కార్యదర్శుల పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజు లకు ఒకసారి మండల సమావేశం ఏర్పాటు చేసుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయ దానికి మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో వారి ప్రగతి నివేదికను సభలో నివేదించ దం జరిగింది.అదేవిధంగా వ్యవసాయ అధికారి రాజశేఖర్, మిషన్ భగీరథ, ఎంఈఓ,రెవెన్యూ శాఖ, ఎలక్ట్రికల్ శాఖ, ఏపీవో ఏపీఎం,ఐసిడిఎస్ సూపర్వైజర్లు,వెటర్నటి శాఖ అధికారి, హౌసింగ్ ఏఈ పాల్గొని వారి శాఖల ప్రగతి నివేదికలతో పాటు సభ్యులు అడిగిన సమస్యలకు సమాధానాలు తెలపడం జరిగింది.రెండవ మండల సమావేశానికి అధికారులందరూ ఎజెండా అంశాలతో రావాలని, అదేవిధంగా ప్రతి అధికారి సర్వీస్ రూల్స్ అనుగుణంగా పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు,వివిజి రామ్ జి సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలయానికి మాట ఇచ్చారు.. అన్నదానంతో సేవ చేశారు!

• హనుమాన్ మందిర్ పునర్నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం
• పేదలకు అన్నం.. విద్యార్థులకు అండ.. అగ్నివీర్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్



**నారాయణపేట, జూలై 29(జనంసాక్షి):** మాట ఇచ్చారు.. ఆమాటను నిలబెట్టుకున్నారు. ఆలయ పునర్నిర్మాణానికి చేయూతనివ్వడమే కాకుండా పేదలకు అన్నం పెడుతూ,విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్య క్షులు రవికుమార్ గౌడ్. గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని బూరుదువాడి హనుమాన్ మందిర్ పునర్ని ర్మాణానికి రూ.2 లక్షల విరాళాన్ని తన తండ్రి తిమ్మయ్య గౌడ్ చేతుల మీదుగా ఆలయ కమిటీ కోశాధికారి మార్తాండ్ రావు సక్రికు అందజేశారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆలయ కమిటీ సభ్యులు మందిర్ పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం విరాళం అందిం చడం సంతోషంగా ఉందని రవికుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభాకర్ కమలాపూర్, రాఘవేంద్ర, లయన్స్ క్లబ్ కార్యదర్శి కోన మోహన్, కోశాధికారి పోలేపల్లి రాజేష్, స్థానిక పెద్దలు కాశీనాథ్ కాలప్ప, అనంతయ్య, సంతోష్, మధుసూదన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అమరవాయిలో

# వర్షాల కోసం పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**మానవపాడు, జూలై 29(జనంసాక్షి):** అమరవాయి గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు పెద్దమ్మ గుడి వద్ద గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ టెంకాయలు కొట్టి పెద్దమ్మ తల్లిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌వీ శేషు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పి. హుస్సేన్, రైతు సంఘం నాయకుల సహకారంతో నిర్వహించారు. వర్షాభావం తొలగి రైతుల కష్టాలు తీరాలని, గ్రామంలో సస్యశ్యామలం నెలకొనాలని భక్తులు వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. హుస్సేన్, మాజీ సర్పంచ్ కాంతారెడ్డి, కలుగొట్ల సర్పంచ్, రైతు సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీర్, రైతు సంఘం నాయకుడు లక్ష్మన్న, ఉప సర్పంచ్ బుచ్చన్న, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాము కాటుకు రైతు మృతి



**నర్వ 29 (జనంసాక్షి):** మండల పరిధిలో ఉందెకోడ్ గ్రామంలో చోటుచేసు కున్న విషాదకర సంఘటనలో పాముకాటుకు గురై ఒక వ్యక్తి మృతి చెందాడు.గ్రామానికి చెందిన మెట్టే చిన్న నర్సిములు వయస్సు 48 బుధవారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తూ పాముకాటుకు గురయ్యారు.

కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ఆసు పత్రికి తరలించారు,అక్కడ చికిత్స పొందుతూ అప్పటికే పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.

మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిన్న నర్సిములు అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ ఉద్యమ చరిత్రను మరచిపోవద్దు: మోహన్ రావు



**గద్వాల, జూలై 29(జనంసాక్షి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తొలిదశ 1969 నాటి ఉద్యమంలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కీలక పాత్ర వహించాయని 1969 ఉద్యమకారుల సంఘం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు మోహన్ రావు అన్నారు.మంగళవారం టూరిజం హోటల్‌లో జరిగిన 1969 ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో అబ్దుల్ మోమిన్, శంకర ప్రసాద్, నాగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మోహన్ రావు మాట్లాడుతూ 1969 లో జరిగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం యావత్ భారతదేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. ఆ ఉద్యమంలో 370 మంది అమరవీరులు బలిదానంతో రక్తసిక్త చరిత్ర రాసుకున్నామని, మరే రాష్ట్రంలోనూ ఇలాంటి ఉద్యమం రాలేదని తెలిపారు.2001 నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమానికి 1969 ఉద్యమమే పునాది అని అన్నారు. 1969 లో తెలంగాణ సాధించాలనే లక్ష్యంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సంఘ నేతలు గద్వాల డిగ్రీ కళాశాలకు వచ్చేవారని గుర్తు చేశారు. అప్పట్లో మహబూబ్ నగర్ జిల్లాలోనే మొదటి డిగ్రీ కళాశాలగా గద్వాల కళాశాల, హైస్కూల్ కు పేరు ప్రఖ్యాతలున్నాయని చెప్పారు.1969 అమరవీరులను స్మరించుకుంటూ...

1969 ఏప్రిల్ 7న చేనుగోనిపల్లి గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి పాలెం సర్వారెడ్డి పోలీసు తూటాలకు బలయ్యారు. ఏప్రిల్ 9న గద్వాలలో జరిగిన శవయాత్రలో కొట్టం వేణుగోపాల్ అనే బాలుడు కూడా పోలీసు కాల్పుల్లో మరణించారు.ఈ ఘటనల నేపథ్యంలో యావత్ గద్వాల ప్రాంత విద్యార్థి సంఘాల యాక్షన్ కమిటీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు స్కూళ్లు, కాలేజీలు నిరవధి కంగా బంద్ చేశాయని, ఆ తర్వాత పరీక్షలను కూడా బహిష్క రించామని మోహన్ రావు గుర్తు చేశారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలలో భాగంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి, ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి పోలీసు కేసులున్నవారికి న్యాయం చేస్తామని ప్రకటించింది.

ఈ నేపథ్యంలో 1969లో పాఠశాల, కళాశాల విద్యార్థులు ఒక సంవ త్సరం పాటు పరీక్షలు బహిష్కరించిన వారిని కూడా ఉద్యమకారు లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

అప్పట్లో అలంపూర్ తాలూకా నుండి విద్య కోసం గద్వాలకు వచ్చిన విద్యార్థులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన కమిటీ చైర్మన్ కేశవరావుకు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి ద్వారా సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. 3/10/2023 న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి కూడా ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

త్వరలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని, అప్పటి విద్యార్థుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

ఈ సమావేశంలో ఉద్యమకారులు మారెన్న, సూర్యనారా యణ, సర్వారెడ్డి, షాలిమియా, ఉద్యమకారుల కుటుంబ సభ్యులు రవి, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పొలం తగాదాల గొడవ... ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎస్ఐ



**గద్వాల నడిగడ్డ,జూలై 29 (జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా కోదండాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్. గార్లపాడు కు చెందిన గోపాల్ అనే వ్యక్తి పొలము గొడవలో తన భార్య, కూతురుపై ధర్మవరం గ్రామానికి చెందిన వ్యక్తులు దాడి చేసిన విషయాన్ని కోదండాపురం ఎస్ఐ తరుణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బుధవారము జిల్లా ఎస్పీ, జిల్లా అదనపు కలెక్టర్లకు ఫిర్యాదు చేసినట్లు గోపాల్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం ధర్మవరం శివారులో ఒక ఎకరం 30 కుంటల భూమి కలదనీ, భూమిలో పై భాగంలో పీజెపి కాల్వ పోయిందనీ, క్రింది భాగంలో పిజెపి కాల్వ పోయిందనీ, ఇవి రెండు కాక దౌర్జన్యంగా అన్యాయంగా నా పొలంలో పత్తి మలకలు వేసిన నడిచేలో కాలువలు తీస్తూ నన్ను బెదిరిస్తూ కాళ్లు చేతులు ఇరగొడతామని అంటున్నారనీ, కాల్వ తీసేటప్పుడు నా భార్య నా బిడ్డ అడ్డుపడగ వాళ్లపై దౌర్జన్యం చేస్తూ పిడుగుద్దులతో కొట్టారని, విషయాన్ని కోదండపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐకి ఫిర్యాదు చేసిన ఇంతవరకు కేసు చేయలేదనీ, ధర్మవరం గ్రామ పెద్దలు, సర్పంచు ఆయకట్టు కాలువలు ఎట్లుంటే అటు నీళ్లు పోవాలని చెప్పారనీ, అయినా వీళ్ళు వినకుండా నడిచేలోనే కాలువ తవ్వుతున్నారనీ, దీనిపైన విచారణ చేపట్టి ఆయకట్టు కాలువలు ఎట్లుంటే అటు పొమ్మని నేను చెప్పాను ఆయన వినడం లేదనీ, నీవు కనిపిస్తే కాలు చేతులు విరిచేస్తామని బెదిరిస్తున్నారనీ, ధర్మవరం చెందిన బోయ బాలు,గొల్ల నరసింహ,గొల్ల తిప్పన్న,బోయ నాగేష్, మందుల సంజన, మంగలి నరసింహ, బోయ చిన్నయ్య , హుస్సేన్,నాగప్ప కొడుకు టి హుసేన్, ఊర బై హుస్సేన్, లక్ష్మన్న, హుస్సేన్, గొంద్ల రాముడు తమ్ముడు శీనప్ప గద్దం ఖాజా కలిసి నా భార్యను నా కూతురిని నేను లేని సమయంలో కొట్టారనీ ఈ విషయంపై మాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని వారు జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు గోపాల్ తెలిపారు.

**ఎస్సై తరుణ్ రెడ్డి వివరణ...**

ఈ విషయంపై కోదండపురం ఎస్ఐ తరుణ్ కుమార్ రెడ్డిని జనంసాక్షి వివరణ కొరగా అది భూమికి సంబంధించిన వ్యవహారం అని దానికి రెవిన్యూ శాఖ వారికి ఫిర్యాదు చేసి తమ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

# హమాలీ కార్మికులకు 200 గజాల స్థలం కేటాయించాలి

• మరికల్ హమాలీ సంఘం



**ధన్వాడ, 29 (జనంసాక్షి):** మరికల్ మండల కేంద్రంలోని హమాలీ కార్మికులకు 200 గజాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ హమాలీ సంఘం సభ్యులు బుధవారం గ్రామ సర్పంచ్ జి. చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేష్ మాట్లాడుతూ, హమాలీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారికి ప్రత్యేక కార్యాలయం లేదని తెలిపారు. హమాలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన సర్పంచ్ చెన్నయ్య, వార్డు సభ్యులతో చర్చించి స్థలం కేటాయింపుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు గానెటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బి. రాములు, కార్యదర్శి జక్లేర్ వెంకటేష్, సహాయ కార్యదర్శి బాల ఎల్లప్ప, కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ ఆయకట్ట వద్ద గంగా మాతకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

- **సమృద్ధిగా వర్షాలు కురవాలి... రైతులు సుభిక్షంగా ఉండాలి**



**కొల్చారం, జూలై 29(జనంసాక్షి):** ఘనపూర్ ప్రాజెక్టు ఆయకట్ట వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బుధవారం గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండాలని, రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని గంగామాతను ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే ప్రకృతి సహకారం ఎంతో అవసరమని, ఈ ఏడాది రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, యువత అధ్యక్షుడు తునుకులపల్లి సంతోష్ రావు,తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు,పోతంశెట్టిపల్లి యాదగౌడ్,ఉప సర్పంచ్ అరె రవీందర్, సురేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి సిద్ధిరాములు,రాములు, నరేందర్ రెడ్డి, వేమారెడ్డి, కొంగోడ్ సర్పంచి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను వీడియో రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలి

- **గ్రామ పంచాయతీ ఆదాయం, వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
- **బీఆర్ఎస్ యువ నాయకుడు ఇర్ఫాన్**



**ధన్వాడ, జూలై 29 (జనంసాక్షి):** ధన్వాడ గ్రామ పంచాయతీలో నిర్వహించే గ్రామ సభలను వీడియో రూపంలో చిత్రీకరించి, స్థానిక సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ఇర్ఫాన్ కోరారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలు, యువత లేవనెత్తే సమస్యలు, ప్రజాప్రయోజన అంశాలు ప్రతి గ్రామస్తుడికి తెలిసేలా వీడియోలను ప్రసారం చేయడం ద్వారా గ్రామ పాలనలో పారదర్శకత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఆదాయం, వ్యయాలు, నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో ప్రజలకు గ్రామ నిధుల వినియోగంపై పూర్తి అవగాహన ఏర్పడటంతో పాటు, అవకతవకలకు కూడా అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. గ్రామ సభ అనేది ప్రజల సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు సూచించే ప్రజాస్వామ్య వేదిక అని ఇర్ఫాన్ అన్నారు. గ్రామ సమస్యలను లేవనెత్తిన యువత, ప్రజల పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, వారి అనుచరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పదవిలో ఉన్న వారిపైనే ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించడం వల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బందిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని బీఆర్ఎస్ యువ నాయకుడు ఇర్ఫాన్ అన్నారు.

## పూర్ణాహుతితో పూజలన్నీ పరిపూర్ణం... హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖులు



**శివ్వంపేట, జూలై 29 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులో ఉన్న శ్రీ గురు పీఠంలో బుధవారం జరిగిన వ్యాసపౌర్ణిమ (గురుపూర్ణిమ)ను పురస్కరించుకుని వేద పండితుల మంత్ర గోషమధ్యన శ్రీ గురు పీఠం చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్- రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో, ధర్మాధికారి, శివోపాసకులు శాస్త్రుల వామన శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు జరుగగా, చివరికి మహా పూర్ణాహుతితో పూజలన్నీ పరిపూర్ణమయ్యాయి. మొదటగా ఉదయం 8 గంటలకు వరసిద్ధి వినాయక షోడశోపచార పూజ, ఆ తర్వాత శ్రీ దత్త పంచాయతన మూల మూర్తులకు వేద పండితులచే విశేషమైన ఫల, పంచామృతాభిషేకం, గంగా జలాలతో రుద్రాభిషేకము, అనంతరం అగ్ని ప్రతిష్ట, దత్తాత్రేయ మూల మంత్ర అష్టోత్తర శత హోమం, మహాపూజ, మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, మంత్రపుష్పం, మహా మంగళ హారతి, ఆశీర్వచనం, గురు ఫీఠానికి తరలివచ్చిన భక్తులకు మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన ఎడ్ల రమణారెడ్డి, ఎడ్ల దయానంద్ రెడ్డి అన్నదమ్ములు వారి కుటుంబాలతో కలిసి అన్నదానం చేశారు. అదేవిధంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నదానం కోసం గురుఫీఠానికి 100 ప్లేట్లను అందజేశారు. అంతకుముందు సాయిబాబా దేవాలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ గురు పీఠంలో జరుగుతున్న గురుపౌర్ణిమ పూజలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, జిల్లా నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, సర్పంచులు బ్యాగరీ నర్సయ్య,రాజీపేట వెంకటేశ్వర్, ఆకుల కొమరయ్యలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ గురు పీఠం లో కొలువైన దేవతామూర్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క ఆవశ్యకతను భక్తులకు వివరించారు. ఈ భూమండలంలో హిందూ సనాతన ధర్మం యొక్క గొప్పతనం గురించి, విధి విధానాల గురించి, దేవుడికి మనిషికి ఉండే సంబంధాల గురించి, పంచభూతాల గురించి, ప్రకృతి గురించి ఆయన విడమర్చి భక్తులకు ఉద్బోధించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దత్తత్రేయ గురు పరంపర ఆశీస్సులు పొందారు.

## జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభం



**హవేలీ ఘనపూర్ మండలం, జూలై 29 (జనంసాక్షి):**
హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ ఇన్-సర్వీస్ వ్యాయామ ఉపాధ్యాయుల (పీఈటీలు, పీడీలు) శిక్షణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జడ్పీ, మోడల్, కేజీబీవీ, గురుకుల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతన విద్యా విధానంలో వ్యాయామ విద్య ప్రాధాన్యాన్ని వివరించిన నిర్వాహకులు, కొత్త క్రీడా నియమాలు, డిజిటల్ స్కోరింగ్, మార్కింగ్ విధానంలో మార్పులు, గ్రామీణ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాల పెంపుపై శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్లు రవి, దేవానంద్, నరేష్, శ్వేత పాల్గొన్నారు.

## రోడ్డుపైనే వీధి కుక్కల మకాం.. ప్రజల భద్రత ప్రశ్నార్థకం



**గోపాల్‌పేట, జూలై 29(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఓ కాలనీలో వీధి కుక్కలు గుంపులుగా రహదారిపై పడుకుని ఉండటం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రహదారినే ఆశ్రయంగా చేసుకుంటున్న కుక్కల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అత్యంత అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిసార్లు వాహనాలు సమీపానికి రాగానే కుక్కలు ఒక్కసారిగా లేచి రోడ్డుకు అడ్డంగా పరుగులు తీయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో రాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావడానికి కూడా భయపడుతున్నట్లు చెబుతున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల అధికారులు వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## పశు వైద్యుల కొరత... రైతన్నల అవస్థలు

- **ఉర్కొండ పేటలో మూతపడ్డ పశు వైద్యశాల**



**ఉర్కొండ, జూలై 29, (జనంసాక్షి);**
ఉర్కొండ మండలంలో పశు వైద్యుల కొరతతో పశువైద్యశాలలో అత్యవసరంగా జరగవలసిన చికత్సలు కరువై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఊరుకొండ పేట గ్రామ పశు వైద్యశాల వైద్యుల కొరతతో మూతపడింది. దీంతో పశువులకు చికిత్స కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
గ్రామం చుట్టుపక్కల 5-6 గ్రామాల రైతు లు పశువులకు అనారోగ్యం వస్తే ఈ వైద్యశాలనే ఆశ్రయించేవారు. కానీ గత కొంతకాలంగా ఇక్కడ శాశ్వత పశు వైద్యుడు లేకపోవడంతో తాళం వేసి ఉంది. అత్యవసర పరిస్థితుల్లో 15-20 కి.మీ దూరంలోని మండల కేంద్రం లేదా ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లాల్సి వస్తుండటంతో రైతులకు ఆర్థిక భారం పెరుగుతోంది. పాడి పశువులు, గొర్రెలు, మేకలకు సకాలంలో చికిత్స అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతులు వెంటనే శాశ్వత వైద్యుడిని నియమించి వైద్యశాలను పునఃప్రారంభించాలని ఉన్నతాధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

## బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలు నిషేధం

- **ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్**
- **ఆర్టీసీ డీఎం ఆర్.రామ్మోహన్**



**నారాయణపేట, జూలై 29(జనంసాక్షి):** నారాయణపేట కొత్త ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బస్సుల రాకపోకల కు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు బస్టాండ్ ఆవరణలోకి ప్రైవేటు వాహనాల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్, ఆర్టీవో గౌతమ్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.బుధవారం ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నారాయణపేట నూతన బస్టాండ్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీలలో మొత్తం 50 ప్రైవేటు వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోగా, నిబంధనలు తీవ్రంగా ఉల్లంఘించిన 9 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అలాగే మిగిలిన 41 వాహనాలకు మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి అవగాహన కల్పించడం జరిగింది.
ఈ సందర్భంగాఅధికారులు మాట్లాడుతూ బస్టాండ్‌లోకి అనుమతి లేని ప్రైవేటు వాహనాలు ప్రవేశించడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రయాణికుల ప్రాణా లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో బస్టాండ్‌ను వినియోగిస్తున్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివే యడం, బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలను తీసుకురావడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించ డం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మన్నారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని, బస్టాండ్‌లోకి అనవ సరంగా ప్రైవేటు వాహనాలు తీసుకురాకుండా ప్రత్యామ్నాయ పార్కిం గ్ స్థలాలను వినియోగిం చాలని సూచించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



గర్భిణి రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే అప్పక్‌పల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, గర్భిణికి అవసరమైన టీఫా స్కానింగ్ పరీక్షలు నిర్వహించి, నివేదికను మెడికల్ ఆఫీసర్ ద్వారా తనకు పంపించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. గతంలో బయోమెడికల్ వ్యర్థాల సేకరణకు వాహనం వచ్చేదని, ప్రస్తుతం రావడం లేదని వైద్య సిబ్బంది తెలిపారు. అలాగే విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యాక్సినేషన్ సేవలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు వివరించారు.

దీనిపై స్పందించిన కలెక్టర్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ వాహనం ఎందుకు రావడం లేదని డీఎంఅండ్‌హెచ్‌వోను ప్రశ్నించారు. సంబంధిత ఏజెన్సీకి వెంటనే నోటీసు జారీ చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. వెంటనే డీఈఈను ఆరోగ్య కేంద్రానికి పంపించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన..**

అనంతరం కోటకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్‌సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో ఉపాధ్యాయుడు జాజాపూర్‌లో జరుగుతున్న శిక్షణకు హాజరయ్యారని, ఒక ఉపాధ్యాయుడు సెలవులో ఉండగా,మరో ఉపాధ్యాయురాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైనట్లు ఉపాధ్యాయులు వివరించారు.

ఆరో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించి, వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు.అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించి, పదో తరగతి విద్యార్థులతో భౌతిక శాస్త్రం పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు.

గత విద్యా సంవత్సరంలాగే ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించే లక్ష్యంతో చదవాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రోత్సహించారు. తరగతి గదిలోని విద్యార్థులతో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో పోటీ ఉంటుందని గుర్తుంచుకుని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అదే రోజు పునశ్చరణ చేస్తే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు నిరాశ చెందకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఆర్థిక స్వావలంబన సాధించి, తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని ప్రోత్సహించారు.

చివరగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వంటగది వద్ద అపరిశుభ్రతను గమనించి శుభ్రత పాటించాలని సూచించారు. ఎంపీడీవో పాఠశాలను తరచూ సందర్శించాలని ఆదేశించడంతో పాటు,వంటగదిలో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**సిల్క్ చీరలను పరిశీలించిన కలెక్టర్..**

అనంతరం గ్రామంలోని చేనేత కార్మికుడి ఇంటిని సందర్శించిన కలెక్టర్, అక్కడ తయారవుతున్న సిల్క్ చీరలను పరిశీలించారు. చీరల తయారీకి అవసరమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం, మార్కెటింగ్, విక్రయాల వివరాలను గ్రామానికి చెందిన మాస్టర్ వీవర్ పడాకుల శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు.

## శ్రీకృష్ణ కాలచక్ర మహాయజ్ఞానికి తిరుపతి రెడ్డికి ఆహ్వానం


- శ్రీరామ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేత

కల్వకుర్తి,జూలై 29,(జనంసాక్షి):కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ కాలచక్ర మహాయజ్ఞం సందర్భంగా జరిగే శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం లో పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీచని బాలకృష్ణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, మాజీ ఎంపీటీసీ కల్మిచర్ల గోపాల్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ క్యాబినెట్ ఆఫీసర్ గుగ్గిళ్ల శంకర్ కలిసి తిరుపతి రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.మహాయజ్ఞం ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



## ఏదుల మండల నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం మంజూరు

- రూ 2.25 కోట్ల వ్యయంతో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ
- హర్షం వ్యక్తం చేసిన ఏదుల మండల ప్రజలు, నాయకులు



రేవల్లి, జూలై 29 (జనంసాక్షి): ఏదుల మండలానికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. అద్దె భవనంలో శిథిలావస్థలో కొనసాగుతున్న ఏదుల తహసీల్దార్ కార్యాలయం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 2.25 కోట్లు మంజూరు చేస్తూ జి.ఒ.ఆర్టీ.నంబర్.428, ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. ఏదుల మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. నూతన భవన నిర్మాణంతో ప్రజలకు ఒకే చోట మెరుగైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీధి కుక్కల బీభత్సం

- ఏడుగురిపై దాడి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ అధికారులకు డిమాండ్







మక్తల్, జూలై 29 (జనంసాక్షి): మక్తల్ పట్టణంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రంగా మారుతోంది. ప్రధాన రహదారులతో పాటు పలు కాలనీల్లో పదుల సంఖ్యలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. బుధవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అనపల్లి వీధిలో మహేశ్వరి అనే మహిళపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆ సమయంలో ఆమెతో పాటు చిన్నారులు ఉండగా, వారిని ముందుగా సురక్షితంగా పక్కకు పంపించిన అనంతరం కుక్క ఆమెపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. లేకపోతే చిన్నారులు కూడా ప్రమాదానికి గురయ్యేవారని పేర్కొన్నారు. కుక్క కాటుకు గురైన మహేశ్వరిని నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు ఆమెను మూడు రోజులపాటు ఆస్పత్రిలో ఉండాలని సూచించినట్లు సమాచారం. మహేశ్వరిపై దాడి చేసిన అదే కుక్క అనంతరం పతంజలి దుకాణానికి చెందిన బాల్‌రాజ్‌పై కూడా దాడి చేసింది. ఆయన చేతి, కాలుపై మూడు చోట్ల కుక్క కరవడంతో చికిత్స కోసం నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు. గత ఏడాది నుంచి పలుమార్లు వీధి కుక్కల సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్, చైర్మన్ వెంటనే స్పందించి ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ఈ ఘటనపై స్థానికులు మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమస్యపై స్పందించిన కమిషనర్ రాజయ్య, వీధి కుక్కల సమస్యను రానున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే కుక్కల సమస్య రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ వాటిని పట్టుకుని పట్టణం వెలుపలకు తరలించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ నామమాత్రపు చర్యలకే పరిమితమయ్యారని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట వందకు పైగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## కవితక్క ఆదేశాలతో నియోజకవర్గంలో పోటీ చేస్తా

- దేవరకద్ర నియోజకవర్గంలో టీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం
- విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ "గడోళ్ళ దామోదర్ గౌడ్"

అడ్డాకుల, జూలై 29 (జనంసాక్షి): ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలంగాణ రక్షణ సేన పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జ్ గడోళ్ళ దామోదర్ అన్నారు, బుధవారం మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ నుండి దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితక్క ప్రకటించిందని పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు. దొంగ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ఉద్యమ సమయంలో కవితక్క ఎంతో తోడ్పాటును అందించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి అంటే మన తెలంగాణలో రక్షణ సేన పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు, ప్రజలు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నందుకు వారందరికీ స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల కోసం టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తూర్పాటు అందిస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమం లో కరాటే శ్రీనివాస్ సాగర్,నిజాం, కొత్త శీను రాము వెంకటరాముడు తిరుపతయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు,



# ఇథనాల్ ఫ్యాక్టరీలపై బెజ్జంకి మండల ప్రజా ఆగ్రహం

- మూసివేయాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల బంద్ విజయవంతం
- కాలుష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు - పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్



**బెజ్జంకి,జూలై 29,(జనంసాక్షి):** ఇథనాల్ ఫ్యాక్టరీల కాలుష్యంపై బెజ్జంకి మండల ప్రజల్లో నెలకొన్న తీవ్ర ఆందోళనలు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బుధవారం బంద్ రూపంలో వెల్లువెత్తింది. ఇథనాల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన బెజ్జంకి మండల బంద్ విజయవంతమైంది. బంద్‌కు వ్యాపారులు, రైతులు, యువత, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మద్దతు ప్రకటించడంతో మండల కేంద్రంలోని వ్యాపార,వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఇథనాల్ ఫ్యాక్టరీల కార్యకలాపాల కారణంగా గాలి,నీరు కాలుష్యానికి గురవుతున్నాయని,ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని అఖిలపక్షం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు,కాలుష్య ప్రభావం చుట్టుపక్కల గ్రామాలపై పడుతున్నాయని ఆరోపించారు.ముఖ్యంగా తోటపల్లి చెరువు నీటి కాలుష్యంపై ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు.

**'ప్రజల ప్రాణాలా.. ఇథనాల్ ఫ్యాక్టరీలా?' అంటూ అఖిలపక్షం నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు...**

ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కాలుష్యంపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కాలుష్య నియంత్రణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే కఠినచర్యలు తీసుకోవాలని,ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఇథనాల్ ఫ్యాక్టరీలపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

**పన్నెండు గ్రామాల ప్రజలపై ప్రభావం ఉందని ఆందోళన...**

ఇథనాల్ ఫ్యాక్టరీల కాలుష్య ప్రభావం చుట్టుపక్కల గ్రామాలకు విస్తరిస్తోందని అఖిలపక్షం నాయకులు పేర్కొన్నారు.గాలి,నీరు కలుషితమైతే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వ్యవసాయం,తాగునీరు,ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం...**

ప్రజల ఆరోగ్యానికి,పర్యావరణానికి ముప్పు కలిగించే పరిస్థితులు ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని అఖిలపక్షం నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇథనాల్ ఫ్యాక్టరీలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బెజ్జంకి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.బంద్ విజయవంతం కావడానికి సహకరించిన వ్యాపారులు, ప్రజలు, రైతులు, యువత, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలకు అఖిలపక్షం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఇథనాల్ ఫ్యాక్టరీల కాలుష్యంపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి,ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి పూర్తి రక్షణ కల్పించాలని బెజ్జంకి మండల అఖిలపక్షం నాయకులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటు మిస్ కాకూడదు.. శత్రువుదైనా ఓటు నమోదు చేయించాలి: జగ్గారెడ్డి

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి
- సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం





**సంగారెడ్డి, జులై 29 (జనంసాక్షి):** మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందేనన్నారు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి పట్టణంలోని బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని,ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అందవన్నారు. ఓట్ల కోసం, రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడటానికి సర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. నెల రోజుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని, సర్‌పై 5 సమావేశాలు పెడితే ప్రతి ఒక్క వచ్చారని అభినందించారు. చివరిగా ఆగస్ట్ 2న మరో సమావేశం ఉంటుందని తెలిపారు.

రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని నెల రోజుల నుంచి ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఐఆర్‌పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని,బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయో తెలియదన్నారు. ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ నేతృత్వంలో పని చేస్తున్నదని ఆరోపించారు. బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని, మనకి ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజవర్గ కన్వీనర్ జూల కంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్ వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్‌లు, బ్లాక్ ప్రెసిడెంట్‌లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీరంగూడలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**రామచంద్రాపురం,జూలై 29(జనంసాక్షి):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, షిరిడి సాయి కాలనీ, బీరంగూడ శివాలయం గోశాలలోని సాయిబాబా ఆలయాల్లో బుధవారం గురుపౌర్ణమి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.


ఈ కార్యక్రమాలకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆమెకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.



ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాట సుధా శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# గ్రామీణ విద్యార్థుల విజయాలకు కేఆర్ గైడెన్స్ బాటలు

- గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును మార్చుతున్న కేఆర్ గైడెన్స్ సెల్
- మూడు వేల మందికి పైగా విద్యార్థులకు అత్యుత్తమ కళాశాలల్లో ప్రవేశాలు



**సిద్దిపేట, జూలై 29 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా జాతీయస్థాయి విద్యా సంస్థల్లో సత్తాచాటగలరని మరోసారి రుజువైంది. కేఆర్ ఉచిత ఇంజనీరింగ్, కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఈ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు మారాలనే లక్ష్యంతో కేఆర్ గైడెన్స్ సెల్ ద్వారా ఉచిత మార్గనిర్దేశం చేస్తున్న కొలుపుల రాములు సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక ఉపాధ్యాయుడిగా సామాజిక బాధ్యతతో వేలాది మంది విద్యార్థులకు వాట్సాప్ ఛానళ్లు, కౌన్సిలింగ్ ద్వారా అండగా నిలవడం అభినందనీయమన్నారు.ఒకప్పుడు ఐఐటీ, ఎన్ఐటీ సీట్లు కేవలం నగరాల కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకే పరిమితమనే భావన ఉండేదని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా అత్యున్నత స్థాయిలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. కృషి, పట్టుదల, సరైన మార్గనిర్దేశం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారని కొనియాడారు.కేఆర్ గైడెన్స్ సెల్ ద్వారా ఇప్పటికే సుమారు మూడు వేల మంది విద్యార్థులు దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం ఒక సామాజిక మార్పుకు నాంది పలికిందని అన్నారు. భవిష్యత్తులో మరింత మంది గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# రేషన్ సరుకుల్లో పారదర్శకతే లక్ష్యం

- ఈ-కేవైసీ పూర్తిచేయని వారికి ఇబ్బందులు తప్పవు



**కోహిర్, జూలై29 (జనంసాక్షి):** రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకతను తీసుకురావడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ-కేవైసీ (e-KYC) ప్రక్రియను తప్పనిసరి చేసింది. ఈ నెలాఖరుతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు వెంటనే సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తిచేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడు ఆధార్‌తో కలిసి వేలిముద్ర నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా మరణించిన వ్యక్తుల పేర్లు, డూప్లికేట్ నమోదులు, అనర్హుల వివరాలను తొలగించి నిజమైన లబ్ధిదారులను గుర్తించడం సులభమవుతుందని అధికారులు తెలిపారు. కోహిర్ మండలంలోని పలు రేషన్ దుకాణాల్లో ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. లబ్ధిదారులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, లేకపోతే రేషన్ సరుకుల పంపిణీలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేసి సహకరించాలని ప్రజలను కోరారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు... వంకలు

- భారీ వర్షాలతో దూపి సింగ్ తండా వద్ద రాకపోకలు నిలిపివేత



**మెదక్ బ్యూరో, జూలై 29 (జనంసాక్షి):** జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తు న్నాయి. హవేళీ ఘనపూర్ మండలంలోని దూపి సింగ్ తండా సమీపంలోని వంతెనపై భారీ వర్షాల కారణంగా వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వంతెనపై నుంచి వాహనాలు, ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ఉద్ధృతి కారణంగా అధికారులు ప్రజలు వంతెన దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. ప్రమాదాలను నివారించేందుకు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద తగ్గే వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు తెలిపారు. అలాగే మంజీరా నదీ పాయలు పరవళ్ళు తొక్కుతున్నాయి. ప్రాజెక్టు పైనుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ వనదుర్గామాత ఆలయం ముందున్న నదీ పాయల మీదుగా కిందికి ప్రవహిస్తుంది. ఘన్పూర్ ఆనకట్ట వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

